


## పొంచియుండుట

**మూలవాక్యము:-** లూకా 11:53

ఆయన అక్కడ నుండి వెళ్లినప్పుడు శాస్త్రులు పరిసయ్యులును ఆయన మీద నిండ పగబట్టి ఆయన మీద నేరము మోపవలెనని యుండి ఆయన నోట నుండి వచ్చు ఏ మాటయైనను పట్టుకొనుటకు పొంచి, వెదకుచు చాల సంగతులను గూర్చి ఆయనను మాటలాడింప సాగిరి.

పొంచియుండుట సాతాను తత్వం. అవకాశవాదులు అదును చూసి దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తారు. అదును చూసి విశ్వాస ఘాతుకానికి పాల్పడతారు. ఇవన్ని కూడ సాతాను లక్షణాలు.

**ప్రియులారా పరిశుద్ధ గ్రంథంలో ఎవరెవరు దేని కొరకు పొంచియున్నారో గమనిద్దాం:-**

- **ఎవరెవరు పొంచియున్నారు:**

1. **సింహపు పిల్లలు గుహాలో పొంచియుండుట:- యోబు 38:40** సింహపు పిల్లలు తమ తమ గుహలలో పండుకొనునప్పుడు తమ గుహలలో పొంచియుండునప్పుడు నీవు వాటి ఆకలి తీర్చెదవా?
2. **చిరుత పులి పొంచియుండుట:- యిర్మీ 5:6** వారు తిరుగుబాటు చేసి బహుగా విశ్వాసఘాతకులైరి గనుక అరణ్యము నుండి వచ్చిన సింహము వారిని చంపును, అడవి తోడేలు వారిని నాశనము చేయును, చిరుతపులి వారి పట్టణముల యొద్ద పొంచియుండను, వాటిలో నుండి బయలుదేరు ప్రతివాడు చీల్చబడును
3. **పక్షుల వేటకాండ్రు పొంచియుండుట:- యిర్మీ 5:26** నా జనులలో దుష్టులున్నారు, పక్షుల వేటకాండ్రు పొంచియుండునట్లు వారు పొంచియుందురు వారు బోనులు పెట్టుదురు, మనుష్యులను పట్టుకొందురు.
4. **భక్తిహీనులు పొంచియుండుట:- సామె 24:15** భక్తిహీనుడా, నీతిమంతుని నివాసము నొద్ద పొంచి యుండకుము వాని విశ్రమ స్థలమును పాడుచేయకుము.
5. **దోచుకొనువాడు పొంచియుండుట:- సామె 23:28** దోచుకొనువాడు పొంచియుండునట్లు అది పొంచి యుండును అది బహు మందిని విశ్వాసఘాతకులనుగా చేయును.
6. **దేశపు జనులు పొంచియుండుట:- యెహె 19:8** నలుదిక్కుల దేశపు జనులందరు దాని పట్టుకొనుటకు పొంచి ఉరినొగ్గగా అది వారి గోతిలో చిక్కెను.
7. **పట్టణము మీద పడుటకు పొంచియుండుట:- న్యాయా 9:34** అబీమెలెకును అతనితో నున్న జనులందరును రాత్రి వేళ లేచి నాలుగు గుంపులై షెకెము మీద పడుటకు పొంచియుండిరి.
8. **దుష్టులు మాటు చోటులలో పొంచియుండుట:- కీర్త 10:8,9** తామున్న పల్లెల యందలి మాటు చోటులలో పొంచియుందురు చాటైన స్థలములలో నిరపరాధులను చంపుదురు వారి కన్నులు నిరాధారులను పట్టుకొనవలెనని పొంచి చూచును.

**9. యాజకులు పొంచియుండుట:-** **హోషే 6:9** బందిపోటు దొంగలు పొంచియుండునట్లు యాజకులు పొంచియుండి షెకెము మార్గములో నరహత్య చేసెదరు. వారు ఘోరమైన కాముకత్వము జరిగించు వారైయున్నారు.

## దేని కొరకు పొంచియున్నారు?

**1. బాధపడు వారిని పట్టుకొన పొంచియుందురు:-** **కీర్త 10:9** గుహలోని సింహము వలె చాటైన స్థలములలో పొంచియుందురు. బాధపడు వారిని పట్టుకొన పొంచియుందురు. బాధపడువారిని తమ వలలోనికి లాగి పట్టుకొందురు.

**2. చంపుటకు పొంచియుండుట:-** **సంఖ్యా 35:20** వాని కనుగొనినప్పుడు వాని చంపవలెను. ఒకడు చచ్చునట్లు వాని పగపట్టి పొడిచినను, లేక పొంచియుండి వాని మీద దేనినైనను వేసినను లేక ఒకడు చచ్చునట్లు వైరము వలన చేతితో వాని కొట్టినను కొట్టినవాడు నరహంతకుడు నిశ్చయముగా వాని చంపవలెను.

**ద్వితీ 19:11** ఒకడు తన పొరుగువాని యందు పగ పట్టి వాని కొరకు పొంచియుండి వాని మీద పడి వాడు చచ్చునట్లు కొట్టి

**1సమూ 19:11** ఉదయమున చంపవలెనని పొంచియుండి దావీదును పట్టుకొనుటకై సౌలు అతని యింటికి దూతలను పంపగా దావీదు భార్యయైన మీకాలు – ఈ రాత్రి నీ ప్రాణమును నీవు దక్కించుకొంటేనే గాని రేపు నీవు చంపబడుదువని చెప్పి

**1సమూ 15:5** అప్పుడు సౌలు అమాలేకీయుల పట్టణములలో నొకదానికి వచ్చిన లోయలో పొంచియుండి

**న్యాయా 16:2** సమ్సోను అక్కడికి వచ్చెనని గాజా వారికి తెలిసినప్పుడు వారు మాటు పెట్టి రేపు తెల్లవారిన తరువాత అతని చంపుదమనుకొని పట్టణపు ద్వారము నొద్ద ఆ రాత్రి అంతయు పొంచియుండిరి.

**కీర్త 37:32** భక్తిహీనులు నీతిమంతుల కొరకు పొంచియుండి వారిని చంపజూతురు.

**3. చంపి నిర్మూలము చేయవలెనని పొంచియుండుట:-2దిన20:23** అమ్మోనీయులును మోయాబీయులును శేయీరు మన్యనివాసులను బొత్తిగా చంపి నిర్మూలము చేయవలెననిపొంచియుండి వారి మీద పడిరి. వారు శేయీరు కాపురస్థులను కడ ముట్టించిన తర్వాత తమలో ఒకరినొకరు చంపుకొనుటకు మొదలుపెట్టిరి.

**ముగింపు:-**

దేవుడు తన స్వరక్తమిచ్చి కొనిన సంఘాలను పాడు చేయడానికి సాతానుడు పొంచియున్నాడు. సాతాను అనేకుల హృదయాలను దేవునికి దేవుని ప్రజలకు దేవుని సంఘాలకు విరోధముగా రేపుచున్నాడు. సాతాను చేతిలో చిక్కిన అనేక మంది క్రైస్తవులు, క్రైస్తవ బోధకులవలన కూడా సంఘాలు పాడైపోతున్నాయి. వాడు గర్జించు సింహము వలె ఎవనిని మ్రింగుదునా అని వెదకుచూ తిరుగులాడుచున్నాడు.

చివరగా ఒక హెచ్చరిక చేయాలనుకుంటున్నాను. నీ కొరకు సాతాను పొంచియున్నాడు. నీ ఆత్మీయ జీవితాన్ని ప్రభువు నందు నీ ఆనందాన్ని దోచుకోవాలని, ఆత్మీయంగా నిన్ను చంపి నిర్మూలము చేయాలని పొంచియున్నాడు. నీవు సాతానుకు చిక్కకుండా తప్పించుకొని దేవుని ఆత్మ బలము పొంది అదే సాతానును నీ కాళ్ల క్రింద చితుకదొక్క గల బలమైన విశ్వాసిగా మారాలని కోరుకుంటున్నాను. అలా నీవు మారుట కొరకు ఈ లెంటు చక్కగా ఉపయోగపడుతుంది. గనుక ఈ లెంటు కాలాన్ని సద్వినియోగపరచు కుంటారని ఆశిస్తున్నాను. అట్టి కృప ఆత్మ దేవుడు మీకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్..